ప్రకాశం జిల్లా తేది:20.09.2024

పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన:ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు

గంటల వ్యవధిలోనే గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతం చేసిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్పీ గారు

20వ తేదీ న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లాలోని మద్దిరాలపాడులో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ఏరియా వద్ద గుంటూరు రేంజ్ ఐ.జి శ్రీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ఐపిఎస్ గారు, ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి నాగులుప్పలపాడు మండలం, మద్దిరాలపాడు గ్రామంలో సభకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి. ఐ.పి రూట్ రూట్ బందోబస్తు మద్దిరాలపాడులోని సభా, పలు గృహాలను సందర్శించే ప్రదేశాలు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుంటూరు రేంజ్ ఐజి గారు మరియు జిల్లా ఎస్పీ గారు భద్రతా ఏర్పాటులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు.

జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు మరియు భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతంగా నిర్వహించడమైనదని ఎస్పీ గారు తెలియచేశారు. పోలీస్ శాఖతోపాటు ఇతర శాఖల సమన్వయంతో గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతమైందని, సహకరించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటన విజయవంతం చేసిన హోంగార్డు నుండి అడిషనల్ ఎస్పీ వరకు జిల్లా ఎస్పీ గారు అభినందించారు.










అభివృద్ధికి రెక్కలు


నిరుద్యోగులకు
మెగా డీఎస్సీ
ఉద్యోగులకు
ఒకటో
తారీఖున
జీతాలు
పంచాయితీలకు
నిధులు